**ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు**



3లో

PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

**సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశృనివాళి**



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 178 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 25 జూన్ 2025



# రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

- రైతును రాజు చేయడమే మా లక్ష్యం - వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం - 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ - కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం - సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే - బనకచర్లకు తలూపిందే కెసిఆర్... దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి - రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం



**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం మిగతావి 2లో

# కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

☛తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంఙ్మూలం ☛నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు ☛బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ☛బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ



**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు మిగతావి 2లో



# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ

# కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

☛9రోజుల్లో 9 వేల కోట్లు రైతు ఖాతాలో జమ ☛సన్నధాన్యం రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ ☛రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ☛డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం.. వ్యవసాయం అంటేనే కాంగ్రెస్ అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయం తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. రైతు భరోసా మూలంగా రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1.49 కోట్ల ఎకరాలకు 69.70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి 9 వేల కోట్లు వేశామని చెప్పారు. సన్నధాన్యం సాగు చేస్తున్న రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ రూపంలో ఈరోజు వరకు 1,199 కోట్ల రూపాయలు రైతులకు ప్రజా ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. రైతన్నకు ఊహించని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి భరోసా ఇచ్చేందుకు రైతు బీమా పథకాన్ని అమలు అమలు మిగతావి 2లో

# విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు



**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి,బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు రూ.15,000 చొప్పున ఇస్తామని చెప్పి రూ.12,000కి పరిమితం చేయడం మోసం చేయడమే అని, గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం మిగతావి 2లో

# ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు



☛రాజకీయాలకు అతీతంగా ఉత్సవాల నిర్వహణ ☛భక్తులకు ఇబ్బంది లేకుండా పక్కాగా ఏర్పాట్లు ☛అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష ☛పటిష్టంగా ఏర్పాట్లు చేయాల మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** చారిత్రాత్మకమైన ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా అత్యతం వైభవంగా చేసుకుందామని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. నగరంలో ఎంతో వైభవంగా జరిగే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఉత్సవాలపై ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం మిగతావి 2లో



# వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

# పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..





# సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్





**హైదరాబాద్, 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** భవిష్యత్తులో అనేక సవాళ్లు ఎదురుకానున్నం దున వాటిని అధిగమిం చేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు పిలుపు నిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ, మహిళా రిజర్వేషన్ల అమలు, జమిలి ఎన్నికల నిర్వహణ వంటి కీలక పరిణామాలు భవిష్యత్తులో చోటు చేసు కోను న్నాయని ఆయన పార్టీ నేతలకు వివరిం చారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల మిగతావి 2లో



## వచ్చే నెల 4న హైదరాబాద్‌కు మల్లిఖార్జున ఖర్గే

**హైదరాబాద్,జూన్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):** ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వచ్చే నెల 4న హైదరాబాద్‌కు రానున్నారు. మంగళవారం జరిగిన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే సభలో ఖర్గే పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభను విజయవంతం చేయడానికి పార్టీ నూతన కార్యవర్గం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. నూతన కార్యవర్గంతో కూడా ఖర్గే సమావేశమవుతారని ఆయన తెలిపారు.

## పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో తెలంగాణకు జాతీయ గుర్తింపు..



**న్యూఢిల్లీ,జూన్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):** పాస్‌పోర్ట్ దరఖాస్తు దారుల ధృవీకరణలో ఆధునిక సాంకేతికత వినియోగానికి గుర్తింపుగా, తెలంగాణ పోలీసులకి జాతీయ స్థాయి ప్రశంస లభించింది. ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, న్యూఢిల్లీలో జరిగిన పాస్‌పోర్ట్ సేవా దివస్ కార్యక్రమంలో రాష్ట్ర పక్షాన ఈ అవార్డును స్వీకరించారు. అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటా ప్రదానం చేశారు. తెలంగాణ పోలీసుల రూపొందించిన "వెరిఫాస్ట్" యాప్ దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ వేదికగా గుర్తింపు పొందింది. కేంద్ర విదేశాంగ శాఖ విడుదల చేసిన తాజా జాతీయ గణాం కాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం అత్యంత వేగంగా పాస్‌పోర్ట్ ధృవీకరణ పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచింది. చాలా కేసులను కేవలం మూడు నుంచి పది దినాల్లోనే పూర్తి చేస్తోంది.డీజీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, "పాస్‌పోర్ట్ ధృవీకరణలో తెలంగాణ ఒక 'గోల్డ్ స్టాండర్డ్' స్థాయిని ఏర్పరిచింది. పౌరసేవల అనుభవాన్ని మరింత మెరుగుపరిచే దిశగా మేము నిరంతరం నూతన ఆవిష్కరణలపై పని చేస్తున్నాము," అని తెలిపారు.

## సవాళ్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉండాలి: సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. త్వరలోనే మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ శ్రేణులను ఇప్పటి నుంచే సమాయత్తం చేయాలని ఆయన సూచించారు.పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారికే సముచిత స్థానం లభిస్తుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. "మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా పనిచేయాలి. ఇందుకోసం బూత్ స్థాయి నుంచి గ్రామ, మండల స్థాయి వరకు పార్టీ కమిటీలను పటిష్టంగా ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీల్లోని నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పనిచేయాల్సిందే. పనితీరు కనబరిస్తేనే పదవులు దక్కుతాయి. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అండగా నిలిచి, కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే పదవులు ఇచ్చాం, భవిష్యత్తులో కూడా ప్రాధాన్యత ఉంటుంది" అని రేవంత్ రెడ్డి అన్నారు.నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని పార్టీ నాయకులు ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు. అవసరమైతే తాను కూడా గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పార్టీ, ప్రభుత్వం మధ్య పూర్తి సమన్వయంతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు.

## కౌశిక్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన విచారణ

**హైదరాబాద్,జూన్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):**క్వారీ యజమానిని బెదిరిం చిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ ముగించింది. వరంగల్ కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చినట్లు పిటిషనర్ తరఫు న్యాయవాది రమణారావు కోర్టుకు వివరించా రు. సుబేదారీ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని 16న కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 17న విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళ వారానికి వాయిదా వేసింది. ఆ లోపే 21న కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు.. వరంగల్ జిల్లా కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్‌ను తిరస్కరించింది. బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను ముగించింది.

## రైతులే మా ప్రథమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంటల్లో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం. మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ÷-దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'అసెంబ్లీలో చర్చ కోసం స్పీకర్‌కు లేఖ రాయాలి. కేసీఆర్ చెప్పిన తేదీన అసెంబ్లీలో చర్చ చేపట్టే బాధ్యతను మంత్రి శ్రీధర్‌బాబు తీసుకుంటారు. ఆధారాలు, సంతకాలతో అసెంబ్లీలో చర్చకు వస్తా. కేసీఆర్ సిద్ధమా?ఒకరోజు గోదావరి జలాలు, రెండో రోజు కృష్ణా జలాలపై చర్చిద్దాం. గతంలో సంతకాలు చేసిన కాగితాలు అసెంబ్లీ ముందు ఉంచుతా' అని సీఎం అన్నారు.రైతునేస్తం సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2016లో బానకచర్లకు పునాది వేసింది కేసీఆరే అని.. రోజమ్మ రొయ్యల పులుసు తిని నీళ్లు అప్పగించింది ఎవరని సీఎం రేవంత్ ప్రశ్నించారు. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. మా పాలన, మీ పాలనపై కేసీఆర్ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. పోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు భయటపెట్టడంలేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బతీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

- రాహుల్‌ను చర్చలకు రావాలంటూ ఇసి లేఖ

**న్యూఢిల్లీ,జూన్ 23 (పిసిడబ్ల్యు న్యూస్):** గత ఏడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందంటూ లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ పదేపదే ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో దీనిపై చర్చించేందుకు రావాల్సిందిగా ఆయనను భారత ఎన్నికల కమిషన్ పిలిచింది. జూన్ 12న ఈ మేరకు రాహుల్‌కు ఈసీ లేఖ రాసిందని, ఆయన నివాసానికి లేఖ అందిందని విశ్వసనీయ వర్గాలు మంగళవారంనాడు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, ఎన్నికల పక్రియ సమగ్రతపై




అనుమానాలు ఉన్నాయని రాహుల్ ఇటీవల ఆరోపించారు. ఎన్నికల వీడియో ఫుటేజ్, ఫోటోలను ఎన్నికల ఫలితం వెలువడిన 45 రోజుల తర్వాత ధ్వంసం చేయాలని రాష్ట్రాల ఎన్నికల అధికారులను ఈసీఐ ఆదేశించడం తమ అనుమానాలను మరింత బలపరుస్తోందని అన్నారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది.ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల సరళి రికార్డింగ్ తప్పనిసరి కాదని, పారదర్శకత కోసం ఓటింగ్ పక్రియను రికార్డు చేయిస్తున్నామని ఈసీ తెలిపింది. ఆ వీడియోలను, ఫోటోలను సోషల్ మీడియాలో కొందరు దుర్వినియోగం చేస్తుండటాన్ని గుర్తించామని, ఆ కారణంగానే 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదు రాకపోతే ఫుటేజ్‌లు తొలగించాలని నిర్ణయించామని పేర్కొంది. కాగా, మహారాష్ట్ర ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ ఇటీవల ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల్లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నియోజకవర్గంలో 8 శాతం ఓటర్లు పెరిగారని, కొన్ని బూత్‌లలో 20 నుంచి 50 శాతం ఓటర్లు పెరిగారని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. వెర్గిడ్ అడ్రస్ లేని ఓటర్లు వేలల్లో ఉన్నట్టు మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. ఇది ఓట్ల దొంగతనం కాదా? అని ప్రశ్నించారు. ఆ కారణంగానే తాము మెషీన్ రీడబుల్ డిజిటల్ ఓటర్ల జాబితాను, సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు.

## ప్రతిష్టాత్మకంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు

(మొదటి పేజీ తరువాయి)



లేకపోతే విజయవంతం కాదన్నారు. గత సంవత్సరం ఏమైనా పొరపాటు జరిగితే సమీక్షించుకుని మరిన్ని ఏర్పాట్లు చేయడానికి ఈ సమీక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేవాలయ ఏర్పాట్ల కోసం భాగస్వామ్యం అవుతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జులై 13న ఉజ్జయిని మహంకాళి బోనాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ప్రాంగణంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజలందరి సహకారంతో బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. రాజకీయాలకు అతీతంగా అమ్మవారి బోనాలు నిర్వహించుకోవాలన్నారు. గతేడాది ప్రభుత్వం తరపున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా బోనాలు నిర్వహించామని గుర్తు చేశారు. బోనాల ఉత్సవాల నేపథ్యంలో అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బోనాలతో వచ్చే మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం లోపల కేబుల్ వైర్‌లు కొత్తవి వేసి ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. భారీ కెడింగ్ జాలి ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆతిథ్యం ఇవ్వడంలో హైదరాబాద్ నగర ప్రజలు ఎవరికీ తీసి పోరన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు స్థానిక హైదరాబాద్ ప్రజలు వారి ఆతిథ్యం ఇవ్వాలన్నారు. ఒక్కో వారం ఒక్కో ఏరియాలో పండుగ జరుగుతుంది కాబట్టి ఆయా ప్రాంతాల్లో వాటర్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. అవసరమైతే రెండుసార్లు నీటిని ఇవ్వాలని ఆదేశించారు. హైదరాబాద్ మొత్తం ఒకేసారి పండుగ జరిగితే కొంత ఇబ్బంది ఉంటుందని.. కానీ ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉంటుందని, భద్రత విషయంలో పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని.. ప్రభుత్వ పరంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. 3600 దేవాలయాలకు సంబంధించి సమీక్ష రాష్ట్ర స్థాయి అధికారులతో జరిగిందని తెలిపారు. గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బల్కంపేట, లాల్ దర్వాజా ఇలా ఒక్కో వారం ఒక్కో ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని.. జోగిని వాళ్ళకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. తమకు బోనం ఎత్తుకునే వారే ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. బోనాల సమయంలో కాకుండా రద్దీ తక్కువ ఉన్న సమయంలో వీఐపీ వస్తే ఇబ్బందులు ఉండవన్నారు. ఉజ్జయిని మహంకాళి బోనాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని తెలిపారు. డెక్కన్ మానవ సేవ సమితి, ఇతర సంస్థలు ఇక్కడ చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. అందరూ వారి సహకారం అందించి ఉత్సవాల్లో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తలసాని, జిల్లా కలెక్టర్ హరిచందన, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నామని గుర్తు చేశారు. ఈ పథకం కింద 42.16 లక్షల మంది రైతులకు భీమా అందించామని స్పష్టం చేశారు.రాష్ట్రంలో రూ.22వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఒక్కో అసెంబ్లీ స్థానంలో 3వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడాతూ.. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు వైద్య సదుపాయం అందిస్తు న్నాం. దీంతో 94లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయి. రూ.6వేల కోట్ల విలువైన 189 కోట్లు ఉచిత బస్సు టికెట్లు ఇచ్చాం. మొదటి సంవత్సరం 58 పాఠశాలలు నిర్మించేందుకు 11,600 కోట్లు కేటాయించాంరాష్ట్రంలోని 3.10 కోట్ల మంది పేదలకు ఉగాది నుంచి సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. సన్న బియ్యం కోసం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుంది. రాష్ట్రంలోని సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఇందుకుగాను తాజా బ్జడెట్లో 23,373 కోట్లు కేటాయించాం.' అని భట్టి వ్యాఖ్యానించారు.

## విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి: హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను మోసం చేయడమే అని పేర్కొన్నారు. చెప్పింది కొండంత, చేసింది గోరంత అని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు.. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావు అని సిఎం రేవంత్ రెడ్డిని అడిగారు.రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా%ొా%కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా..రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా..రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా..అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా..1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా%ొా%ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా..పంట బీమా అని చెప్పి ఉసురుమనిపించినందుకా%ొా%దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా..లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా%ొా%ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా..ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా..జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా.. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అటకెక్కించినందుకా%ొా%మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా.. అంటూ సిఎం రేవంత్‌రెడ్డికి ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నారని వాపోయారు. బిఆర్ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, కాంగ్రెస్‌ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని పేర్కొన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ దత్తు రెడ్డికి అశ్రునివాళి

**• టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ**



**హనుమకొండ ,జూన్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) హనుమకొండ జిల్లా శాఖ పేర్కొంది. దత్తు రెడ్డి మరణం జర్నలిస్ట్ సోదరులకు తీరని లోటు అని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తో పాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ అన్నారు. హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్న దత్తురెడ్డి మరణం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచిందని తెలిపారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, దత్తురెడ్డి హఠాత్ మరణం తీరని లోటుగా భావిస్తూ టిడబ్ల్యూజెఎఫ్ శ్రద్ధాంజలి ఘటిస్తుందని పేర్కొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడులను ఆపాలి శాంతిని నెలకొల్పాలి

**• సిపిఎమ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదం నశించాలి అంటూ సంగారెడ్డి జిల్లా సి పి ఎమ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సి పి ఎమ్ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా గజా ఇరాన్ దేశం పైన అమెరికా దాడులు నిర్వహిస్తుందని అన్నారు. ప్రధానమైన నగరాలపై యుద్ధం చేస్తూ సామాన్య ప్రజానీకాన్ని పొట్టనపెట్టుకుంటుందని అన్నారు. ఇరాన్ ఇరాక్ యుద్ధం విషయంలో అమెరికా జోక్యమేంటని ప్రశ్నించారు. ఇరాన్ నేతలను హతమారుస్తామంటూ అమెరికా అధ్యక్షుని ప్రకటన చేయడం దురదృష్టకరమని అన్నారు. ఇరాన్ పై దాడులు చేసేందుకు ఇజ్రాయిల్ తో చేతులు కలుపుతున్నారని అన్నారు. ఒక దేశ వ్యవహారాలలో తలదూర్చడం అమెరికాకు సరైనటువంటి పద్ధతి కాదని అన్నారు. యుద్ధం వస్తే మన దేశానికి వినియోగించుకునే 80% ఆయిల్ నిక్షేపాల ధరలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఇరాన్, ఇరాక్ లో యుద్ధం ఆపాలని అన్నారు. శాంతి కావాలి .యుద్ధం వద్దు అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి రాజు,ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, యాక రామచంద్రమూర్తి, సంతోష్, ఇతరులు పాల్గొన్నారు.

# కాజీపేట చౌరస్తాలో 62,63,47 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం

**• సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం**



**హనుమకొండ, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. మంగళవారం కాజీపేట చౌరస్తాలో 62, 63,47 డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 9 రోజులలో రూ. 9వేల కోట్లు రైతులకు అందించడం జరిగిందని, ఎన్నికలకు ఒక కోటి 49 లక్షల 39 వేల రూపాయలను 111 ఎకరాలకు రైతు భరోసా నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు ఆనందభాష్పాలతో సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట చౌరస్తా లో 62, 63, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ-సయ్యద్ రజాలి, డివిజన్ అధ్యక్షులు అస్గర్ హుస్సేన్, పసునూరి మనోహర్, తబ్బు మైసారపు సిరిల్ లారెన్స్, సిల్వర్ మల్లికార్జున్, పోగుల శీను, పోగుల రాకేష్, చోటు సజ్జు, మాచర్ల దయాకర్, గబ్బడి ఎల్లేష్, దొంగల కుమార్, బొందేలు, కరుణాకర్, నర్సింగ్ రావు, అహ్మద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# పీడీ యాక్ట్ కేసులో ఎక్సైజ్ సిబ్బందిని అభినందించిన డిప్యూటీ కమీషనర్, అధికారులు




**పరకాల, జూన్ 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల కు చెందిన ధరావత్ ధన్ సింగ్ పదేపదే గుడుంబా నేరాలకు పాల్పడుతున్నందున ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, రూరల్ ఎక్సయిస్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ తాతాజీ ఆధ్వర్యంలో పీడీ యాక్ట్ నమోదు చేయగా వరంగల్ కలెక్టర్ డా. సత్య శారద ఉత్తర్వు ల మేరకు ముద్దాయిని 2024 నవంబర్ 25 న చెర్లపల్లి సెంట్రల్ జైలు నందు నిర్భందించడం జరిగింది. ముద్దాయి భార్య ముద్దాయిని పీడీ చట్టం క్రింద నిర్భందించడం ను సవాలు చేస్తూ హైకోర్టు కు పిటిషన్ పెట్టుకోగా, ప్రమాదకరమైన గుడుంబా కేసుల్లో పీడీ చట్టం క్రింద నిర్భందించడం సబబేనని కోర్ట్ తీర్పునిచ్చింది.ఈ సందర్భంగా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు వరంగల్ రూరల్ సూపరింటెండ్ అరుణ్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, పరకాల సీఐ తాతాజీ, ఎస్సై జ్యోతి,సిబ్బంది ని ప్రత్యేకంగా అభినందించారు. గుడుంబా తయారీ, రవాణా, అమ్మడం చేస్తున్న వారు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షం లో ఒకటి కంటే ఎక్కువ కేసులు ఉన్నవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డిని కలిసిన ప్రముఖులు...




**జమ్మికుంట,జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటువలే నూతనంగా హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డి నీ జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు మంగళవారం తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ గొప్ప మానవతవాదిగా పేరునుందారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం నిత్య జన గణ అనే మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారు.అదేవిదంగా కాజీపేట ఏసీపీగా,ఈ ప్రాంతానికి కూడా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి,ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ అంబాల ప్రభాకర్ (ప్రభు),జగన్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం: జూలై 9న నిరసన..

**హుజురాబాద్, జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు భవన నిర్మాణ కార్మికులు సన్నద్ధమవుతున్నారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఈ సమ్మెకు పిలుపునిచ్చారు.మంగళవారం రోజు సాయి ప్రతాప్ గార్డెన్స్‌లో కరీంనగర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మికులపై కక్షపూరితంగా నాలుగు కొత్త కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ కార్మిక చట్టాల వల్ల భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి నిధులు పూర్తిగా లేకుండా పోతాయని, నిధులకు ఎటువంటి హామీ లేకుండా పోతుందని ఆయన అన్నారు. కార్మికుల ప్రాథమిక హక్కులైన యూనియన్ నమోదు, బేరసారాల హక్కు, సమ్మె హక్కు, కార్మిక శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేసే హక్కు, పని గంటలు, కనీస వేతనం, పని భద్రత, సామాజిక భద్రత వంటి అంశాలు ఈ కొత్త కార్మిక చట్టాలలో లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల కేంద్ర ప్రభుత్వం పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు, యాజమాన్యాలకు లాభం చేకూరుస్తుందని, భవన నిర్మాణ కార్మికుల నుంచి సెస్సు నిధులు జమ చేయకుండా ఈ చట్టాలను రూపొందించారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కాబట్టి కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 9 దేశవ్యాప్త సమ్మె పిలుపును జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు, అన్ని భవన నిర్మాణ సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన, ప్రతి అడ్డా మీద సమ్మె డిమాండ్లను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని తెలియజేసి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అమావాస్య సమావేశాలు, సాధారణ సమావేశాలు నిర్వహించి గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జంబుకం వెంకన్న, పళ్ళ తిరుపతి, రావుల ఎల్లయ్య, రేణుకుంట సారయ్య, సీహెచ్. కొంరయ్య, రాజకుమారి, సర్దన స్వామి, ఉజ్జగిరి సుధాకర్, కాల్వ సమ్మయ్య, దేశబోయిన శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన నూతన మున్సిపల్ కమిషనర్లు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గంలోని వివిధ మున్సిపాలిటీల్లో ఇటీవల జరిగిన బదిలీలలో తెల్లాపూర్, గుమ్మడిదల మున్సిపల్ నూతన కమిషనర్లుగా బదిలీపై వచ్చిన అజయ్ కుమార్ రెడ్డి, వెంకట రామయ్యలు మంగళవారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపాలిటీల అభివృద్ధిలో కమిషనర్లది అత్యంత కీలక పాత్ర అని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, బాల్ రెడ్డి, సోమిరెడ్డి, మేఘూ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో రైతు భరోసా సంబరాలు..

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**హుజూరాబాద్,జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను "రైతు భరోసా" పథకం కింద కేటాయించడాన్ని స్వాగతిస్తూ, హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు "రైతు భరోసా సంబరాలు"ను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో హుజూరాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్‌కి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను వారు స్వాగతించారు. వ్యవసాయ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సంబరాలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత పట్ల హర్షం వ్యక్తం చేశారు

# పరకాల-హుజూరాబాద్ రహదారిపై రోడ్డు ప్రమాదం

**- గుర్తు తెలియని వ్యక్తి మృతి**

**హుజూరాబాద్,జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల-హుజూరాబాద్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. జూన్ 20వ తేదీ రాత్రి కందుగుల గ్రామ శివారులోని సాయిరాం రైస్ మిల్లు సమీపంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. AP 13 S 7055 నంబర్ గల ఎరుపు రంగు హోండా ద్విచక్ర వాహనంపై అతను ప్రయాణించినట్లు గుర్తించారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని మిల్లు కార్మికులు 108 అంబులెన్స్ ద్వారా హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, జూన్ 23వ తేదీ రాత్రి చికిత్స పొందుతూ అతను మరణించాడు.మృతి చెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. అతని గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (87126 70773) లేదా ఎస్సై యునెస్ అహ్మద్ అలీ (75699 19123) కోరారు.



# తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు దుర్మరణం



**హుజూరాబాద్,జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగోని రాములు (55) తాటిచెట్టు పైనుంచి కిందపడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. గత మే 24న రాములు కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారిపడ్డారు. తీవ్ర గాయాలైన ఆయన్ను హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళ వారం తుదిశ్వాస విడిచారు.రాములు మృతితో అతని కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. రెక్కాడితే గానీ డొక్కాడని రాములు మృతితో ఆయన భార్య, కూతుళ్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గీత కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.


# పూర్వ విద్యార్థులచే పాఠశాలకు నేమ్ బోర్డు బహూకరణ




**చిట్యాల, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు 2002.2003 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు సుమారు రూ.25,000 నూతన నేమ్ బోర్డును పాఠశాల ముఖ ద్వారంలో ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గిరగాని కృష్ణ తెలియజేశారు. నేమ్ బోర్డు ఏర్పాటుకు సహకరించిన పూర్వ విద్యార్థులు మ్యాదర్ సునీల్. ఆకుల శ్రీనివాస్ తాళ్ల కిరణ్ మాసపోయిన రమేష్.కొమ్మ అశోక్. హద్దులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరు కొప్పుల కావ్య. మాజీ ఎంపిటి సి జంబుల తిరుపతి.చంద్రమౌళి మాజీ సర్పంచి పుట్టపాక మహేందర్ ఎస్ఎంసి చైర్మన్ దొంతి రామ్ రెడ్డి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్, గడ్డం విలాస్ రెడ్డి పదవీకాలం పొడిగింపు..

**కరీంనగర్ టౌన్ జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ కరీంనగర్ యొక్క పిఐసి కమిటీ పదవి కాలాన్ని పొడిగిస్తూ G.o.rt.no.285 తేదీ 23/6/2025 రోజున ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది. కమిటీని పొడిగించిన ప్రభుత్వానికి ముఖ్యంగా ఈ కమిటీ పొడిగింపు ఆదేశాలు ఇచ్చినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ కి (రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ) ఇన్చార్జి మంత్రి మరియు వ్యవసాయం మరియు కోఆపరేటివ్ శాఖ తుమ్మల నాగేశ్వరరావుకి, ముఖ్యమంత్రికి మా నియమకానికి సహకరించిన అధికారులకు మరియు అనధికారులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని, కరీంనగర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అన్నారు.




# కామంతో కళ్ళుమూసుకుపోయి కన్నతల్లినే కడతేర్చిన కూతురు

- హత్యకు సహకరించిన ప్రియుడు అతని తమ్ముడు
- కేవలం ఎనిమిది నెలల ప్రేమ...! కామమా.....!
- ప్రియుడితో కలసి కన్నతల్లినే చంపేసిన కుమార్తె
- చాకలి ఐలమ్మ మనవరాలు ఉద్యమ కళ నాయకురాలు తల్లి అంజలి గాయని, డప్పు కళాకారిణి



**హైదరాబాద్, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆమె గాయని, డప్పు కళాకారిణి, తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న నేత, చాకలి ఐలమ్మ మనవరాలు. కుమార్తె ప్రేమకు అడ్డు చెప్పడంతో ఆమెను ప్రియుడితో కలసి కూతురే దారుణంగా హత్య చేసి చంపేసింది. ఇంతటి హృదయ విదారకంగా వున్న ఈ దుర్ఘటన హైదరాబాద్ జీడిమెట్లలో జరిగింది. చిన్న వయసులో ప్రేమలో మునిగిన కుమార్తెను మందలించిందనే కారణమే ఈ హత్య తన ప్రియుడితో కలసి గొంతు నులిమి ఊపిరాడకుండా చేసి, తలపై ఇనుప రాడ్ తో కొట్టి తల్లి అంజలిని హత్య చేసేసింది. ఆ గొప్ప కూతురు పేరు తేజశ్రీ. ఆమే ప్రేమికుడి పేరు పగిల్ల శివ. అతని సోదరుడు యశ్వంత్ కూడా ఈ హత్యలో సహకరించినట్లు జీడిమెట్ల పోలీసులు చెబుతున్నారు. తేజశ్రీ వయసు కేవలం పదహారు సంవత్సరాలు.పదవ తరగతిలోనే శివ ప్రేమలో పడిపోయింది. పరిచయం, ప్రేమ తిప్పి తిప్పి కొడితే ఎనిమిది నెలలే. పదహారు ఏళ్ళు అల్లారు ముద్దుగా పెంచిన తల్లినే చంపేసింది తన క్రూరమైన ప్రేమ.అంజలి కుమార్తెను ప్రేమ వద్దనివారించింది. చిన్న వయసు తెలియని వయసు ప్రేమ గీమ వద్దు అని నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. కానీ తేజశ్రీ తల్లి మాట వినలేదు. వారం క్రితంనల్గొండలో ఉన్న శివ వద్దకు ఇంట్లోంచి వెళ్లిపోయింది.తిరిగి మూడు రోజుల క్రితమేశివ, యశ్వంత్ తో కలిసి హత్యకు ముందుగానే పథకం వేసుకుని జీడిమెట్లలో ఉంటున్న తల్లి ఇంటికి వచ్చింది. పదవ తరగతిలో ప్రేమ ఏంటని, బుద్ధిగా డిగ్రీ అయ్యాక అదే ప్రేమ ఉంటే అతడినే చేసుకో అని ఎన్నో విధాలుగా నచ్చచెప్పినా ఆ అమ్మాయి చెవికి ఎక్కలేదు.మూడు రోజులుగా తీవ్ర గొడవలు అని ఎదురింటి వాళ్ళు చెబుతున్నారు. తల్లి అంజలిని అడ్డు తొలగించుకునే ప్రయత్నం చేశారు.పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం...అంజలి పూజ చేసుకుంటుండగా, వెనుక నుంచి బెడ్ షీట్ తో శివ ఆమె ముఖాన్ని కప్పేసి గొంతు పట్టుకుని ఊపిరి ఆడకుండా చేస్తున్న క్రమంలో కుమార్తె తేజశ్రీ రాడ్ తీసుకుని తలపై బలంగా కొట్టిందని,శివ తమ్ముడు యశ్వంత్ కత్తితో ఆమె పీక కోసాడని తెలిపారు.ప్రియుడి కోసం భర్తలను చంపేస్తున్న ఘటనలతో యువకులు బెంబేలు ఎత్తిపోతున్న తరుణంలో ప్రియుడి కోసం కన్నతల్లినే కర్కశంగా చంపేయడం ఎంతటి దుర్మార్గం. సమాజం ఎటు పోతోంది?అమ్మాయిలు ఎందుకు ఇలా తయారవుతున్నారు? అని ప్రతిఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వరంగల్ తూర్పులో రైతు భరోసా సంబరాల్లో వరంగల్ తూర్పు కాంగ్రెస్ నాయకులు..





**వరంగల్ జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తూర్పు నియోజకవర్గంలో వానాకాలం పంటల సాగు కోసం రైతుభరోసా నగదు బదిలీ విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 'రైతు పండుగ' పేరుతో సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు మతి కొండా సురేఖలి మరియు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిలి గార్ల ఆదేశాల మేరకు రైతు భరోసా సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు హాజరై ముఖ్య మంత్రి చిత్ర పటానికి పాలాభి శేఖం చేశారు. అనంతరం గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ ఇచ్చినమాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని, ఇప్పటి వరకు కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది, కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీపడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీ పథకాన్ని కూడా ఇలాగే 2024 ఆగస్టు 15 లోగా పూర్తిచేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఎకరానికి 5 వేలు చొప్పున ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 6 వేల చొప్పున సంవత్సరానికి 12 వేలు చొప్పున రైతులకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సురేష్ ఆత్మరామ్ మహారాజ్ గారి ఆధ్వర్యంలో బుక్స్, పలకల పంపిణి



**గంగాధర జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయాలని కొండగట్టు గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులు చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ గురువు గారి ఆధ్వర్యంలో 29 వ గిరి ప్రదక్షిణ రోజున గిరి ప్రదక్షిణ లో పాల్గొన ప్రతి వ్యక్తి ఒక నోట్ బుక్ తీసుకురావాలని చెప్పారు భక్తులు తీసుకువచ్చిన నోట్ బుక్స్ ల ను స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ ల దాత పత్తిపాక నవీన్ మరియు దాతల సహాయంగా వచ్చిన నోట్ బుక్ లను గిరి ప్రదక్షిణలో పాల్గొన్న విద్యార్థులకు రైటింగ్ స్కిల్స్ బుక్స్ మరియు అంగన్వాడి కేంద్ర లలో పిల్లలకు పలకలు(Slates) పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఆకుల శంకరయ్య, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి మరియు రాజేశం, ఉపాధ్యాయులు, ఉపాధ్యురాల్లు,అంగన్వాడీ టీచర్స్ ఆదిపెల్లి రమ, కోల కవిత ఆయా శైలజ మధ్యన భోజన నిర్వాహకులు మంజుల విద్యార్థిని విద్యార్థులు, స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ సభ్యులు తూడి కళ్యాణ్ అబ్బిడి శ్రీనివాస్,భీమ సురేష్,సంఘాని జయాకర్ ,కాసం హరీష్ కోల సతీష్ గంగాధర శ్రీనివాస్, కోల అజయ్ దూస రఘు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలి...

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**కరీంనగర్,జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించనున్న ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సును విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం రోజున కరీంనగర్ లో బీజేపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 25, 1975 అర్ధరాత్రి దేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీ రోజులు ఆ చీకటి రోజులని, అలాంటి ఎమర్జెన్సీకి 50 ఏళ్లు గడిచిన సందర్భంగా కరీంనగర్ బిజెపి ఆధ్వర్యంలో బుధవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక ఈఎన్ గార్డెన్లో సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు హాజరవుతారని తెలిపారు. బిజెపి శ్రేణులందరూ ఇట్టి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నబోయిన ఓదెలు , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి, వైదరామానుజం దండు కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, వంగల పవన్,బండ రమణారెడ్డి , దూలం కళ్యాణ్, రాజు, శ్రీనివాస్, తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మండలాన్ని మున్సిపల్ చేయడం దారుణం

- మున్సిపల్‌గా అర్హత లేని గ్రామాలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం
- బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలను నడ్డి విరిచిన హస్తం ప్రభుత్వం
- కనుమరుగు కానున్న NRGS
- ఉపాధి హామీ కూలి పనులు
- బడుగు బలహీన వర్గాల అసైన్ భూములు అమ్మాలని దురుద్దేశంతోటే మున్సిపల్ ఏర్పాటు
- మున్సిపల్ ఏర్పడడం వల్ల ప్రయోజనం శూన్యం ప్రజల నడ్డి విరగడం ఖాయం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మున్సిపల్ ఏర్పాటు వల్ల పేదోడికి లాభమా పెద్దోళ్లకు లాభమా అని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులు.రాళ్లకత్వ గ్రామంలో బి ఆర్ ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదురుగా నిరసన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరియైన పద్ధతి కాదని, జిన్నారం మున్సిపాలిటీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో జిన్నారం మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఆది రామకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు జింక దేవేందర్, ఉపాధ్యక్షులు పొట్ట కృష్ణ, నాయకులు అంజి గౌడ్, సాయి గౌడ్, జింక గణేష్, రాయిని శ్రీనివాస్,నీరుడి బాలేష్, రాయిని మల్లేష్, కొల్చారం వీరేష్, వనం రమేష్, ఒగ్గు నరసింహ, రాయిని వెంకటేష్, పోచయ్య, పెంటయ్య, ప్రవీణ్, అమీర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు

# జులై 9 దేశ వ్యాపిత సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాగా నిలవాలి

- దేశ కార్మిక వర్గం మోడీ ప్రభుత్వం విధానాలపై పోరాడాలి




**పెద్దపెల్లి జిల్లా,జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పారిశ్రామిక సదస్సు జరిగింది. జూలై 9న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెలో భాగంగా ఆర్ ఎఫ్ సి ఎల్, అధికారులకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఆర్ ఎఫ్ సి ఎల్, మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు అంబటి నరేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి, జిల్లా అధ్యక్షుడు భూమల్ల చందర్, సిఐటియు, జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, టి యు సి ఐ, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తోకల రమేష్, ఐ ఎఫ్ టి యు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ ఐ ఎఫ్ టి యు, రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ ఏ.ఐ.ఎఫ్.టి.యు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ హాజరై మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్ అనుకూల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నది. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను హరిస్తున్న సమయంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఎంతగానో ఉన్నది. ప్రజల ఆస్తులను కార్పోరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటనను మరింతగా ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9వ తేదీన తేదీన అన్ని సంఘాల నాయకత్వంలో సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. దేశ కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను నూటికి నూరు శాతం విజయవంతం చేసి మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక ఇవ్వాలని ఈ సమ్మె మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టుగా నిలవాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు ఇనుగాల రాజేశ్వర్, ఐ.రాజేశం పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

● కేసీఆర్ ప్రభుత్వం నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే రేవంత్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇస్తానని కాలయాపన

● విజయోత్సవాలు కాదు.. రైతులకు క్షమాపణ చెప్పాలి. ● స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపు

● 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి 12,000 కి పరిమితం చేయడం అనేది రైతులను మోసం చేయడమే కదా.గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరిట సంబరాలు జరపడం రైతులను మోసం చేయడమే. చెప్పింది కొండంత, చేసింది గోరంత. ఎన్నికల ప్రచారంలో రైతులను మభ్య పెట్టావు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచావు.రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావ్రేవంత్ రెడ్డి ? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా?రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా?రుణమాఫీ చారణ చేసి బారాణ మందిని మోసం చేసినందుకా?అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా?1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా? ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా?పంట బీమా అని చెప్పి ఉసూరుమనిపించి నందుకా? దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకా?లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకా?ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వనందుకా?ధాన్యం కొనుగోళ్ళు సక్రమంగా జరపనందుకా?జనుము, జీలుగు విత్తనాల ధరలు పెంచి, రైతులకు సకాలంలో అందించినందుకా?వరంగల్ రైతు డిక్లరేషన్ ను అటకెక్కించినందుకా?మీ దుర్మార్గపు పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా?ఎందుకు సంబురాలు చేస్తున్నావు రేవంత్ రెడ్డి?రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రైతుల బతుకులు సంక్షోభంలో కూరుకుపోయాయి.బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఆందోళన లేకుండా ఉన్న రైతన్న నేడు ప్రభుత్వ పథకాలు అందక పంట పొలాల్లోనే కుప్ప కూలుతున్నడు అని ఆయన అవేదన వ్యక్తం చేశారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వంది రైతు సంక్షేమ ప్రభుత్వం అయితే, రాష్ట్ర కాంగ్రెస్ ది రైతు సంక్షోభ ప్రభుత్వం అని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు.స్థానిక ఎన్నికల నేపథ్యంలో చేస్తున్న నీ జిమ్మిక్కులను రైతులు నమ్మరు.రైతులను కన్నీళ్లు పెట్టించినందుకు, ఉసురు తీసుకున్నందుకు విజయోత్సవాలు కాదు క్షమాపణలు చెప్పండి. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ప్రధాని నరేంద్ర మోడీ "ఏక్ పెడ్ మా కే నామ్ " అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారు...

● అమ్మకు గౌరవం కల్పిస్తూ మరోవైపు పర్యావరణ రక్షణకు పాటుపడాలి...

● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...

**కరీంనగర్,జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరు పైన ఒక చెట్టు) అనే మహా యజ్ఞాన్ని ప్రారంభించారని, ఈ మహా యజ్ఞం ప్రారంభించిన నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా 100 కోట్ల మొక్కలు నాటబడ్డాయని , అమ్మ పేరు పై చెట్టు పెంచడం మహత్తర కార్యక్రమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా రాష్ట్ర పార్టీ సూచన మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే నినాదం, ప్రోగ్రాంలో భాగంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తాజా మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని రామచంద్రపూర్ కాలనీలో స్థానిక మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని , ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుతూ ఓవైపు అమ్మకు గౌరవం కల్పిస్తూనే, మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని ఆయన పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ద్వారా తల్లి





లాంటి ప్రకృతిని కాపాడుకున్న వారిమవుతామని వివరించారు. ఈ సృష్టిలో మనుషులే కాకుండా సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందకరంగా ఆరోగ్యంగా కొనసాగాలంటే కచ్చితంగా స్వచ్ఛమైన గాలి , నీరు ఉండాలని తెలిపారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలు అనేవి అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని చక్కని



కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు, రాష్ట్ర పార్టీ సూచన మేరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా భారీ ఎత్తున చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఈ సునీల్ రావు, ప్రోగ్రాం కన్వీనర్ దూలం కల్యాణ్, బండ సుమ,దేశ శిల్పా, గాయత్రి, ప్రేమలత, చంద్రకళ ,తేజశ్రీ, కొత్తపల్లి అరుణ, కొత్త మహేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీనివాస్ తిప్పారపు శ్రీనివాస్ , బొడ్ల శ్రవణ్, విమల్, రమేష్, పాక ప్రసాద్, దామసాయి, సంతోష్, ?మహేష్ తదితరులతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ఖండించండి

● తన మార్కెట్‌ను విస్తరించుకోవడం కోసమే అమెరికన్ సామ్రాజ్యవాదులు ఇతర దేశాలపై దాడులు...

**గోదావరిఖని,జూన్24(పీసీడబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా గోదావరిఖని చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు బిక్షపతి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ. కృష్ణ సిపిఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకొని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఆసియా ఖండంలో పట్టు సాధించడం కోసం ఇజ్రాయిల్, పాకిస్తాన్, దక్షిణకొరియాలను స్థావరాలుగా ఏర్పరచుకొని తనను ఎదిరించిన దేశాలపై యుద్ధాలు చేస్తుందని వారు అన్నారు. ఒక కుక్కను చంపాలంటే దాన్ని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలనే సామెత. ఈ సామెత ఆధారంగా అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ వద్ద అను బాంబులు ఉన్నాయంటూ గత కొంతకాలంగా గోబెల్స్ ప్రచారం చేస్తూ ఇప్పుడు దాడులకు దిగారని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదులకు ఇది వెన్నతో పెట్టిన విద్య అని, గతంలో




సద్దాం హుస్సేన్ తదితరులు అందర్నీ కూడా ఈ విధంగా ప్రచారం చేసి చంపాలని కుట్రలు చేసిందని ఆరోపించారు. అను బాంబులు ఉంటే యుద్ధాలు చేయాలనుకుంటే మరి ప్రస్తుతం పాకిస్తాన్ దగ్గర వందల కొలది అనుబాంబులు ఉన్నాయని అమెరికానే చెప్పింది, మరి వారి మీద ఎందుకు యుద్ధం చేయట్లేదని ప్రశ్నించారు? దీని అర్థం అను బాంబులు కాదని తన చెప్పు చేతుల్లో ఉండని దేశాల ను ఈ విధంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ ఇరాన్ వద్ద అనుబాంబులు ఉంటే అమెరికా చేసిన దాడులకు ఈపాటికి ప్రపంచ వ్యాప్తంగా రేడియేషన్ పెరగాల్సి ఉండే, కానీ ఇంతవరకు రేడియేషన్ ఏ మాత్రం లేదని యుఎన్ఓ ప్రకటించడాన్ని పట్టి చూస్తే అక్కడ అణు స్థావరాలు లేవని ప్రపంచానికి అర్థమైందని అన్నారు. పాలస్తీనా ప్రజల మీద ఉక్రెయిన్ ప్రజల మీద ఇజ్రాయిల్ దాడులు చేసినప్పుడు నోరు మెదపని భారత ప్రభుత్వం కూడా, తన దేశాన్ని రక్షించుకునే శక్తి ఇరాన్ కి ఉన్నదని నిరూపించుకునేటందుకు ఇజ్రాయిల్ మీద దాడి చేసిన వెంటనే ఆగ మేఘాల మీద మోడీ ప్రభుత్వం స్పందించిన తీరును బట్టి చూస్తే, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాదులకు వంతపాడుతుందనిఅన్నారు అందుకే భారత ప్రభుత్వం ఇజ్రాయిల్ తో దౌత్య సంబంధాలను తెగదెంపులు చేసుకోవాలని డిమాండ్ చేసినారు. ఇజ్రాయిల్ అమెరికన్ సంయుక్త కుట్రతో ఇరాన్ పై దాడి చేయడాన్ని ప్రపంచ ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామ్రాజవాదుల కుట్రలను, భారత ప్రభుత్వ ద్వంద్వ నీతి పరిపాలనను అర్థం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. వామపక్ష పార్టీల నేతలు ఎన్ నరసయ్య, తోకల రమేష్, ఈ నరేష్, గొల్లపల్లి చంద్రయ్య గూడూరు వైకుంఠం ఐ రాజేశం, మల్యాల దుర్గయ్య,కలవల రాయమల్లు,పుల్లూరి నాగభూషణం, దాముక లచ్చన్న, బుషిపాక దేవయ్య, బొట్టు రవికుమార్, జి.తిరుపతి, మల్లేష్, పీర్ మహమ్మద్, అంజయ్య,శ్యాం, డి.తిరుపతి రంగయ్య పరుశరాములు.తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాయపల్లి చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**గంగాధర జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలములోని వెంకటయ్యపల్లి గ్రామంలో తేది 08.06.2025న జరిగిన దొంగతన కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. కేసు దర్యాప్తులో భాగంగా ఇప్పటి వరకు మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 27.5 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మొదటి విడతగా, తేది 13.06.2025న A-1 మరియు A-5 నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 20.5 తులాల బంగారంను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపర్చిన పోలీసులు, జైలుకు తరలించారు.తర్వాతి విడతలో, తేది 16.06.2025న A-2 పిట్టల అరవింద్ ( అంజయ్య, రామారావుపల్లి గ్రామం, చందుర్తి మండలం) ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 3 తులాల బంగారం స్వాధీనం చేయబడింది.తాజాగా, తేది 24.06.2025 న ఇదే కేసులో సంబంధమున్న మరో ఇద్దరు నిందితులు A-3 మరియు A-4 ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 4 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. వీరిని కూడా అరెస్ట్ చేసిన అనంతరం జైలుకు తరలించారు. ఇందుకు సంబంధించిన దర్యాప్తును సీఐ చొప్పదండి ఏ. ప్రదీప్ కుమార్ నేతృత్వంలో బలంగా కొనసాగిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో బి. వంశీ కృష్ణ (గంగాధర పోలీస్ స్టేషన్), CCS ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, CCC SI నాగరాజు, ఇతర పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్‌గా కోటగిరి వెంకట స్వామి



**కోరుట్ల జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ మరియు సమాచార హక్కు విభా గం కమిటి రాష్ట్ర జాయింట్ కన్వీనర్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయ కులు,మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కోటగిరి వెంకట స్వామి ని నియమి స్తూ ఉత్తర్వులు జారీ చేసి నియా మక పత్రాన్ని అందించిన కమిటీ చై ర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కి ధన్యవా దములు ఇందుకు సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కి, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డికి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమిరెడ్డి కరం,నిజామాబాద్ పార్ల మెంట్ లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుం టి జగదీశ్వర్, జగిత్యాల జిల్లా లీగ ల్ సెల్ ఇంచార్జ్ సలీమ్ లకు ధన్య వాదాలు తెలియజేసిన కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

**కోరుట్ల జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని 25వ వార్డులో ఇం దిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మధులత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లింగం,పట్టణ ప్ర ధాన కార్యదర్శి 25వ వార్డు ఇన్చా ర్జి రాంప్రసాద్,మాజీ కౌన్సిలర్ మర్రి సహదేవ్, ఇందిరమ్మ కమిటీ మెం బర్ ఎండీ.ముదస్సార్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం
- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు



**పరకాల, జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎకరానికి రూ. 6000 చొప్పున నిధులు జమ చేసి, రైతు పక్షపాతిగా నిలిచిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం కింద రాష్ట్రంలో కోటి 49 లక్షల ఎకరాలకు తొమ్మిది రోజుల్లో రూ. 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రూ. 18 వేల కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసిందని, నేడు ప్రజా ప్రభుత్వం 18 నెలలలోనే 21 వేల కోట్ల రూపాయలను రైతు సంక్షేమం కోసం ఖర్చు చేసిందని తెలిపారు. నాటి వైయస్సార్ నుండి నేటి రేవంత్ రెడ్డి వరకు ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సోధా రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ దాసరి బిక్షపతి, మాజీ కౌన్సిలర్ లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ స్వర్ణలత, చందుపట్ల రాఘవరెడ్డి, దార్న వేణుగోపాల్, నల్లెల అనిల్, పసుల రమేష్, బండి సదానందం, మంద నాగరాజు, దుబాసి వెంకటస్వామి, బొచ్చు శ్రీధర్, పోరండ్ల వేణు, లక్కం వసంత, నలుబోల కృష్ణయ్య, రవి, మచ్చ సుమన్,గడ్డం శివ,బొచ్చు జెమిని, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్ జిల్లా జూన్24(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి వేగంగా భాగ్యం అందించాలని సూచించారు. హాస్పిటల్ లోని మెడికల్, ఫీవర్, క్యాజువాలిటీ, ఐసీయూ, మెడికల్ కేర్, పిరియాడిటిక్ , జనరల్ సర్జికల్ వార్డు, మెడికల్ స్టోర్, డయాలసిస్, తదితర వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న పేషెంట్ ద్రవిడ్, ఆలన సెంటర్ లో క్యాన్సర్ పేషెంట్లు, ఇన్ పేషెంట్ అవుట్ పేషెంట్, హొమ్ కేర్ లు తదితరులతో మాట్లాడారు వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.హాస్పటల్లో కావలసిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ హాస్పటల్, మెడికల్ కాలేజ్ స్థితిగతులను తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలని అందుకు ప్రతినిత్యం కాంట్రాక్టర్లు సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పేషెంట్లకు నిత్యం వైద్య సేవలు అందిస్తూ షిఫ్టులవారీగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, తదితరులు ఉన్నారు.

# దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

- శుభాకాంక్షలు తెలియజేసిన కీసర జర్నలిస్టులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 24,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎం.వెంకటరెడ్డి. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక కీసర మండలం పరిధిలోని జర్నలిస్టులు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డికి ఘనంగా పూలమాలలు వేసి సత్కరించి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు తమ అభిప్రాయ విషయాలను వెల్లడిస్తూ గతంలో కమిషనర్లు అక్రమార్కులకు వంతపాడుతూ అక్రమ నిర్మాణాలకు కి సహకరించారని అలా కాకుండా ప్రజా శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చే విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నిక్కచ్చిగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి మాట్లాడుతూ తన ఆధీనంలో ఉన్న పనిని చట్టపరంగా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని అవినీతికి అక్రమాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకునేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజే అధ్యక్షుడు అమర్, ఎండి రియాజ్, రాము, చిత్తారి రాజు యాట రాజు, కడారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు పండుగ సంబరాలు

- పాల్గొన్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సంగారెడ్డి జిల్లా ఆందోల్ వ్యవసాయ క్లస్టర్ లో నిర్వహించిన సమావేశం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ వ్యవసాయం దండగ నుంచి పండుగగా మార్చింది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు పెట్టుబడిని అందించి అండగా నిలిచిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో 3 లక్షల 75 వేల 932 మంది రైతుల ఖాతాలో 425.17 కోట్ల రూపాయలను ఎకరాకు 6 వేల రూపాయలు పెట్టుబడి నీ గతం లో ఏ ప్రభుత్వం చేయని విధంగా పూర్తిస్థాయిలో జమ చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లో రైతు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతే రాజుగా ఉండేలా వ్యవసాయాన్ని పండుగలా తీర్చి దిద్దుతున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కరెంటు, సాగునీరు, ప్రాజెక్టులు అందుబాటులోకి తెచ్చి వ్యవసాయాన్ని పండగల చేస్తున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. గత 18 నెలల్లో రాష్ట్రంలో సుమారు 75 నుండి 80 వేల కోట్ల రూపాయలను వ్యవసాయ అభివృద్ధికి వెచ్చించామన్నారు. 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామన్నారు. ధాన్యం కొనుగోల్లు, సన్నాలకు బోనస్ లు అందించి వ్యవసాయాన్ని పండగల మార్చింది రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఘనత అన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండా పోరాటాలే ప్రజా సమస్యలకు పరిష్కారం

- రాజకీయాలకు అతీతంగా ఎన్నికల హామీలు అమలు చేయాలి
- ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట, జూన్ 24,(పీసీడబ్ల్యూ న్యూస్):** సమస్యలతో సతమతమవుతున్న పేదలకు ఎర్రజెండా పోరాటాలే ఏకైక శరణ్యమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. పాలకులు ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాజకీయాలకతీతంగా పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ ఎంసిపిఐ(యు) జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ బైరబోయిన నర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిన పేదల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని, సొంత ఇంటి స్థలం ఇల్లు లేక వేలాది మంది పేదలు పాలకుల ఎన్నికల హామీల అమలు కోసం ఎదురుచూస్తున్నారని, కానీ రాజకీయ లబ్ది కోసం ఎన్నికలలో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించటం పరిపాటిగా మారిందని, పోరాడితే తప్ప ప్రజా సమస్యలు పాలకులకు గుర్తు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెక్కాడితే డొక్కాడని పేదలు ఎన్నికల హామీలు, సంక్షేమ పథకాలకు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని వారికి రాజకీయాల కతీతంగా పథకాలను వర్తింపజేసి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉన్నదన్నారు. పట్టణంలో పేదల కనీస అవసరమైన ఇంటి జాగా కోసం అనర్హులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను గుర్తించి భూ పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండా ప్రజా ఉద్యమాల ద్వారానే కష్టజీవుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశలో ఐక్యతను కాపాడుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలకై ఉద్యమిం చాలని కోరారు. యూపీ ఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, స్థానిక శాఖ కార్యదర్శులు జన్ను జమున, గజవెల్లి జగపతి, చొప్పరి పద్మ సదానందం, గణిపాక బిందు, నకినబోయిన భవాని, వెన్నెల, భారతి, జ్యోతి,రతన్,స్వరూప, పద్మ, అజయ్, అశోక్,శివ,స్వామి లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.





# మంథనిలో తాళం వేసిన ఇంటిలో దొంగల చొరబాటు

**మంథని:జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథనిలోని దొంతుల వాడలో ఐరన్ హార్డ్వేర్ షాప్ యజమాని ఇల్లందుల వెంకన్న ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు చొరబడి విలువైన దాదాపు కిలో వెండి రూ.ముప్పై వేల నగదుతో పాటు పలు విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు. సమాచారం అందుకున్న మంథని ఎస్ఐ డేగ రమేష్ తెల్లవారు జామున ప్రమాద స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మంథనిలో చుట్టుపక్క గ్రామాల్లో పోలీసుల పెట్రోలింగ్, పర్యవేక్షణ కరువైందని కొద్దిరోజుల క్రితం ధర్మారం గ్రామంలో ఒంటరిగా సహజీవనం చేసుకున్న మహిళపై గుర్తు తెలియని దుండగులు మెడలో ఉన్న గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన మరువక ముందే, ఇప్పుడు మళ్లీ పునరావృతం అయిం దని పోలీ సుల తీరుపై స్థానిక ప్రజానీకం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి కార్యక్రమం



**మహా ముత్తారం,జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం లో భాగంగా ఈనెల 16 నుండి 24 తేదీ వరకు తొమ్మిది రోజుల లోపల 9,000 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పి మాట నిలబెట్టుకుని జమ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం మీద రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహాముత్తారం మండలానికి రైతు భరోసా పథకం కింద 11357 మంది రైతులకు మొత్తం 17,04,90,267 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ కావటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి గడ్డం అనుష తెలిపారు. ఏఈవోలు శివకృష్ణ, ప్రవళిక, శశివర్ధన్ మరియు మండలానికి సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్‌లో నూతన కమీషనర్ నియామకం




**మంథని:24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని పురపాలక సంఘం నూతన కమీషనర్ గా సీహెచ్ వెంకన్న నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖలో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా వెంకన్న మంథని మున్సిపల్ గ్రేడ్ 3 కమీషనర్ గా నియమితులయ్యారు..

# రైతు వేదికలో రైతు నేస్తం విజయోత్సవాలు

**ధర్మారం:జూన్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం బొట్ల వనపర్తి గ్రామంలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు ముఖ్యమంత్రి రైతులతో వీడియో కాన్ఫిడెన్స్ ముఖాముఖి మాట్లాడడం రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది ఆయన మాట్లాడుతూ రైతుల ఆశీర్వాదం వల్లే చిన్న వయసులోనే సీఎం అయ్యానని ప్రజా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత రైతుల ని అన్నారు ఆ తర్వాత మహిళలు ఉద్యమ కారులని రైతు నేస్తంలో చెప్పారు ఎన్నికల సమయం లో చెప్పి నట్టుగానే రెండు లక్షల రుణమాఫీ చేశామని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 500 బోనస్ తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్లు రైతు భరోసా రూపంలో రైతుల అకౌంట్లో వేసామని అన్నారు



## ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని



**మంథని:జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ ఎన్‌ఎంఎస్ టెస్టుకు మంథని బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడ్ల కీర్తన ఎంపిక కావడం జరిగింది.గత నవంబర్ లో దేశవ్యాప్తంగా జరిగిన పరీక్షా ఫలితాలు ఇటీవల విడుదల య్యాయి.మంథని మండలంలో ఒకే విద్యార్థి ఎంపిక కావడం విశేషం.కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభ గల పేద విద్యార్థులకు అందించే ఈ స్కాలర్ షిప్ ద్వారా ప్రతి సంవత్సరం పన్నెండు వేల రూపాయలు నాలుగు సంవత్సరాల పాటు అందుతాయి.భవిష్యత్తు చదువు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ను ప్రవేశపెట్టింది.ఈ స్కాలర్ షిప్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన కీర్తన ప్రియను,విద్యార్థిని తల్లిదండ్రులను,ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు..

## అక్రమ నిర్మాణం కూల్చివేత



**కోరుట్ల జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లీడర్ మరి యు తహసీల్దార్, మునిసిపల్ కమిషనర్ ల ఆదేశాల మేరకు పట్ట ణంలో ప్రభుత్వ నిభందనలకు వి రుద్ధంగా రోడ్డుపై నిర్మించిన నిర్మా ణమును ఎన్ఫోర్స్మెంట్ టీమ్ స భ్యులచే తొలగించడం జరిగినది. ఇందులో భాగంగా పట్టణంలోని 4 వ వార్డ్ లో రోడ్డును ఆక్రమించి ర్యాంప్ నిర్మాణం చేసినారని ఏ.వే ణుగోపాల్ హైకోర్ట్ హైదరాబాద్ ని ఆశ్రయించగా అందుకు గాను ని బంధనల ప్రకారం తగు చర్యలు తీ సుకోవలసిందిగా హైకోర్ట్ ఉత్తర్వు లు జారీ చేసినందున ఉత్తర్వుల మేరకు మంగళవారం 4వ వార్డ్ లో డి.నరేందర్ గౌడ్ రోడ్ పై నిర్మించిన నిర్మాణంపై తగు చర్యలు తీసుకొని తొలగించడం జరిగినది.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అశోక్, టీ పి బీ వో లు రాజేష్,య మున,ఎన్ఫోర్స్ మెంట్ టీమ్ సభ్యు లు రెవెన్యూ శాఖ,అగ్నిమాపక శా ఖ,పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసం: ముగ్గురు వ్యక్తులు

### - పట్టివేత, పోలీసులు కేసు నమోదు..

**హుజురాబాద్, జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ సంస్థల్లో కొలువులు ఇప్పిస్తామంటూ నిరుద్యోగ యువతను వంచించిన ముఠా దొరికిపోయింది. హుజురాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హుజురాబాద్‌కి చెందిన మాడుగుల ప్రవీణ్ (ముఖ్య నిందితుడు), హుస్నాబాద్‌కి చెందిన గుండెల్లి సంజీవ్ (రెండవ నిందితుడు), మరియు హుజురాబాద్ కి చెందిన యంసాని వీరేశం (మూడవ నిందితుడు) కలిసి ఒక బృందంగా ఏర్పడి యువతను ఆకర్షించారు. విద్యుత్ పంపిణీ సంస్థ, జాతీయ ఉష్ణ విద్యుత్ సంస్థ, అటవీ శాఖ, తపాలా శాఖల్లో చిన్న ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, బాధితుల వద్ద నుంచి లక్షల కొలది సొమ్ము వసూలు చేశారు.మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, నేర సంఖ్య 207/2025, సెక్షన్లు 318(4), 336(1), 338, 336(3) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేశారు. నిందితులు బాధితులను రామగుండంకు తీసుకెళ్లి నకిలీ నియామక ఉత్తర్వులను ఇచ్చి, కొలువు కోసం ఒక్కొక్కరి నుంచి ?5 లక్షల నుండి ?8 లక్షల వరకు చెల్లించాలని కోరినట్లు పోలీసులు తెలిపారు.మరింత విచారణలో, ఈ ముగ్గురు నిందితులు గతంలో కూడా ఇలాంటి వంచనలకు పాల్పడి పలు పోలీసు ఠాణాల్లో నేరారోపణలు ఎదుర్కొన్నారని బయటపడింది.కరీంనగర్‌లోని సదుల్లాబాబా నిఘా ఇన్‌స్పెక్టర్ మరియు విద్యుత్ పంపిణీ సంస్థ అధికారి నిరుద్యోగ యువతను జాగృతం చేశారు. ఎలాంటి ప్రకటనలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, ఇలాంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ ముఠా ద్వారా ఎవరైనా వంచనకు గురైనట్లయితే వెంటనే సంబంధిత పోలీసు ఠాణంలో లేదా హుజురాబాద్ పోలీసు ఠాణంలో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కురవి రైతు వేదికలో రైతు సంబరాలు

- **సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలభిషేకం**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్నరాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచంద్రు నాయక్**







**కురవి జూన్24(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్ హాజరై, సభను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న సేవలను ,మండలంలోని గుడి సెంటర్‌లో వారి చిత్రపటాలకు ప్రజలు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ప్రజలపట్ల వారీ అనురాగానికి రైతులు, ప్రజాప్రతినిధులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూరైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, వారి శ్రమకు సరైన గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోంది. రైతు భరోసా పథకం, ఉచిత విద్యుత్ సరఫరా, నాణ్యమైన విత్తనాల పంపిణీ, సమయానికి ఎరువుల అందుబాటు,మరియు మద్దతు ధర కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది" అని తెలిపారు.గ్రామీణ వ్యవసాయ రంగానికి సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు ప్రభుత్వం వివిధ విస్తరణ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు,రైతు సంఘాల నాయకులు,గ్రామ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ విజయవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన మండల అధికారులు, కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# ఓరియంట్ సిమెంట్ చరిత్రను తిరగరాస్తున్న రక్తదాన శిబిరాలు

- **అప్పుడు 427, ఇప్పుడు 367 దాతల నుండి సేకరించిన రక్తం యూనిట్లు**
- **తెలంగాణ రాష్ట్రంలోనే రాష్ట్రపతి అవార్డు అందుకున్న ఓరియంట్ సిమెంట్**







**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మారుమూల పల్లె ప్రాంతం లో ఏర్పాటుచేసిన ఓరియంట్ సిమెంట్ కర్మాగారం 1980లో ప్రారంభమైన విషయం అందరికీ విజిటమే. ఇక్కడ ఏ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఖండాంతరాలు దాటి చరిత్రలో పేరు నిలిచే విధంగా కార్యక్రమాలు కొనసాగిస్తుంటారు ఓరియంట్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యం. మారుమూల పల్లె ప్రాంతంలో కర్మగారాన్ని ఏర్పాటు చేసి వేలాదిమంది నిరుపేదల నుండి ఉన్నతంగా ఎదిగే వారి వరకు కడుపునిండా పట్టెడు అన్నం పెట్టి ఆదరించి వారి జీవితాలకు వెలుగులు నింపుతున్న ఓరియన్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యానికి పలుమార్లు ప్రతి ఒక్కరు ఎన్ని ధన్యవాదాలు తెలిపిన తక్కువే. గత కొన్ని నెలల క్రితం ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం లో 427 మంది దాతల నుండి రక్తం సేకరించి రాష్ట్రపతి అవార్డుకు ఎంపికైన ఓరియన్ సిమెంట్ కర్మాగారం అధికారులకు రక్తదానం చేసిన సభ్యులకు ఎంతమంది దీవెనలు అందించిన తక్కువే అవుతుంది. మరోసారి ఓరియంట్ అదాని సిమెంట్ కర్మాగారం (అడాని సిమెంట్), దేవాపూర్ కాలనీలోని లేడీస్ క్లబ్ ప్రాంగణంలో ఉదయం 9.00 గంటల నుండి మహా రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మంగళవారం ఏర్పాటు చెసారు.ఈ శిబిరాన్నీ సిమెంట్ కంపెనీ యూనిట్ హెడ్ శ్రీ భాల గిరిధర్ ప్రారంభించించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి ప్రసంగిస్తూ ఇక్కడ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కు విశేష స్పందన లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గతంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో 427 మంది సభ్యులు పాల్గొని విజయవంతం చేయగా మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరానికి విశేష స్పందన కలిగినందుకు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క సభ్యులకి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ హెచ్ ఆర్ అధినేత శ్రీ కులకర్ణి, మరియూ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ భాస్కర్ రెడ్డి, మరియూ కార్యదర్శి చందూరి మహేందర్ పాల్గొన్నారు. ఈ మహోన్నత కార్యక్రమం లో 367 ధాతలు పాల్గొని367 యూనిట్ లు దానం చేసారు. పాల్గొన్న రక్త ధాతలకు ఓరియంట్ కంపెనీ యజమాన్యం మరియు రెడ్‌క్రాస్ సొసైటీ అద్యక్షులు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టుదల, కృషితోనే కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, లా కాలేజీ





### - జిల్లా ఆర్టీఏ మెంబెర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్

**కరీంనగర్ టౌన్ జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలకు ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభిస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ హాజరై జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాళాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ.. శాతవాహన యూనివర్సిటీ కి సంబంధించి కరీంనగర్ కి లా కాలేజి ఆడిషన్లు, హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కాలేజి ప్రారంభిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి సహచర మంత్రులకు ముఖ్యంగా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనీ.గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కి ఒక్క విద్య సంస్థ కూడా రాకపోవడంతో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని కానీ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యకి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేసినారు.ఆ దిశగా ప్రభుత్వం ఏర్పడగానే కరీంనగర్ జిల్లా శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ కాలేజీ ,లా కాలేజీ ను మంజూరు చేస్తూ మార్చ్ 24 ,2025 న ప్రభుత్వం జీవో విడుదల చేయగా, లా కాలేజి లో LLB కోర్స్ కీ 60 సీట్లు ,LLM కోర్స్ కోసం 60 సీట్లు కేటాయించడం జరిగిందని, హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి లో 4 కోర్సులకు కేబినెట్ ఆమోదించింది B.tech (ECE),(CSE),(IT),(B.TECH AI) ప్రతి విభాగంలో 60 సీట్లకు గాను మొత్తం 240 మంది విద్యార్థులకు ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు మరియు తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గడచిన పదేళ్లలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, యూనివర్సిటీలకు కనీసం వైస్ ఛాన్సలర్ లను కూడా నియమించలేదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల ఆరోగ్యం సంక్షేమం విషయంలో ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని కాస్మెటిక్ మిస్ చార్జీలను పెంచి వారి ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని, గత పది సంవత్సరాలుగా కరీంనగర్ కి ఒక విద్యాసంస్థ కూడా రాలేదని, సుధీర్ఘ సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఇంజనీరింగ్ ,లా కాలేజి తరగతులు ఈ సంవత్సరం నుండి ప్రారంభం అవుతుండడంతో కరీంనగర్, హుస్నాబాద్ ప్రజలు గ్రామగ్రామాన సంబరాలు నిర్వహిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి అధ్యక్షులు పంజాల కృపా సాగర్, నగర అధ్యక్షులు ఉప్పరి విశాల్, జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా అధికార ప్రతినిధి మాడుగుల ప్రవీణ్, కరీంనగర్ ఉపాధ్యక్షులు అఖిలేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యేడి వేణు, రూరల్ మండల అధ్యక్షులు ప్రశాంత్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మణికంట, రామడుగు మండల అధ్యక్షులు పరశురాం , కరీంనగర్ జిల్లా లోని వివిధ నియోజకవర్గ , మండల, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందిన రవీందర్ సింగ్

# ఉనికి కోసం ఎంఐఎంపై విమర్శలు

- డివిజన్ల డీలిమిటేషన్ అంశంలో మంత్రి పొన్నంను, ఒవైసి కలిసిన ఆధారాలు బయటపెట్టు
- గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ లో ఉంటూ.. గంగుల ఓటమికి కుట్రలు పన్నిన వారిలో నీ పాత్ర లేదా..?
- మేయర్‌గా నువ్వు చేసిన అక్రమ వ్యవహారాలన్నీ మేము ఆధారాలతో బయటపెట్టాలా..?
- ఎంఐఎంపై, అసదుద్దీన్ ఓవైసీపై అవాకులు చెవాకులు పేల్చితే ఖబర్దార్
- రవీందర్ సింగ్ ఎంఐఎంపై చేసిన ఆరోపణలను ఖండించిన ఎంఐఎం నాయకులు




**కరీంనగర్ టౌన్,జూన్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** మొన్నటి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇంచుమించు కేవలం 2వేల పైచిలుకు ఓట్లతో 6వ స్థానానికి పరిమితమై, బిఆర్ఎస్ పెద్దల దృష్టిలో విశ్వసనీయతను కోల్పోయి, తీవ్ర ఒత్తిడికి లోనైన కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్, తిరిగి బీఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం చేస్తున్న ప్రాకులాటలో భాగంగా, కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయితీసిన మాదిరిగా, ఉన్నట్టుండి ఎంఐఎం పార్టీపై కంటగింపు తనంతో తమ అధినేత బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ పై అవాకులు చవాకులు పేల్చడం సిగ్గుచేటని ఎంఐఎం పార్టీ సీనియర్ నాయకులు అన్నేమల్ల సురేశ్, తాంద్ర శంకర్ బాబు, ఎండి. సాజిద్ లు అన్నారు. మంగళవారం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంఐఎం నేత సురేశ్, మాజీ మేయర్ రవీందర్ సింగ్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ అభివృద్ధి పనుల దృష్ట్యా, పలు రాజకీయ, సామాజిక అంశాలపై, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ను ఎన్నోసార్లు కలుస్తారని, ఇటువంటి అంశాలను కరీంనగర్ కు జోడించి, అందులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డీలిమిటేషన్ అంశాన్ని రవీందర్ సింగ్ ప్రెస్ మీట్ లో ప్రస్తావిస్తూ మంత్రి పొన్నం వద్ద రెండు గంటలు ఓవైసీ కూర్చొని ఎంఐఎం పార్టీ డివిజన్లను, అనుకూలంగా మార్చారని చేసిన ఆరోపణలు శుద్ధ అబద్ధమని చెప్పారు. అన్ని పార్టీల కార్పొరేటర్ల వలె, తమ పార్టీ మాజీ కార్పొరేటర్లు సైతం అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, సీడీఎంఏల పరిధిలోనిదని, రాజకీయ నాయకుల జోక్యం ఇందులో ప్రస్తుతం ఉందనుకుంటే, గతంలో డివిజన్లలో చేసిన మార్పులు చేర్పులు కూడా అప్పుడున్న, మీబీఆర్ఎస్ ప్రభుత్వ పలుకుబడితోనే అనుకూలంగా చేసుకున్నట్లు సింగ్ ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. ప్రతి ప్రెస్ మీట్ లో ఆడియో వీడియో ఫోటోలను ఆధారాలతో యుక్తంగా చూపించే సింగ్, ఓవైసీ, పొన్నం ను కలిసిన ఆధారాలను ఎందుకు చూపించలేకపోయారని, దీనికి రవీందర్ సింగ్ ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్నించారు. గడచిన 10సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీతో ఫ్రెండ్లీగా ఉన్న ఎంఐఎం, తమ రాజకీయ అవసరాల దృష్ట్యా బిజెపిని వ్యతిరేకించే సెక్యులర్ పార్టీలతో మిత్ర బంధాన్ని కొనసాగిస్తుందని, ప్రస్తుతం అదే పంథాను కాంగ్రెస్ తోనూ, తమ అధిష్టానం కొనసాగిస్తుందని వెల్లడించారు. గడచిన 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ, ప్రస్తుత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను రెండుసార్లు ఓడించడానికి చేసిన కుయుక్తులు అందరికీ తెలుసన్నారు. బిఆర్ఎస్ లో ఉంటూ నీలా మరికొందరు చేసిన కుట్రలకు బలికాకుండా గంగులను కరీంనగర్ లో ఎంఐఎం పార్టీ సమిష్టి కృషితో గెలిపించిదన్నారు. నిన్ను కెసిఆర్ నమ్మి కరీంనగర్ జనాభాలో రెండు శాతం ఉన్న సిక్కు వర్గం నుండి సింగ్ ను, మేయర్ ను చేస్తే, ఇతడు మాత్రం బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు దారుడిగా మారాడన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక తొట్టి గ్యాంగ్ ను ఏర్పాటు చేసి గంగులకు వ్యతిరేకంగా చౌరస్తాల వద్ద, పాన్ టేలాలు, హోటల్ ల వద్ద అసత్య ప్రచారం చేయించిన అంశం నగర ప్రజలు మరిచిపోలేదన్నారు. సింగ్ మేయర్ గా ఉన్న సమయంలో గీతా భవన్ తెలంగాణ చౌక్ జాతీయ జెండా నుంచి మొదలుకొని రాజీవ్ చౌక్ లో ఓ స్వీట్ హౌస్ బిల్డింగ్ ఒక్క ఇంచు సైతం సైట్ బ్యాక్ కాకుండా నిర్మాణం చేయించడంలో ముడుపులు చేతులు మారాయి అనే ఆరోపణలు వాస్తవం కాదా, స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ల వద్ద నుండి ఆమ్యామ్యాలు వసూలు చేసింది నిజం కాదా వారు ఇవ్వకపోతే ఆర్టీఐ ద్వారా పనులు ఆపి అభివృద్ధిని అడ్డుకుంటూ, అనంతరం మేయర్ సునీల్ రావు హయాంలో స్మార్ట్ సిటీ పనులు నిలువరించడానికి కోర్టుల్లో కేసులు వేయడం, ఫిర్యాదులు చేయడం, వంటివి సింగ్ కు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఆధారాలతో యుక్తంగా ఎంఐఎం పార్టీకి నిరూపించే శక్తి ఉందని ఎంఐఎం పార్టీపై తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునే మౌన నాయకులం కాదని, గతం ఏంటో ముందు తొంగి చూసుకొని ఎదుటి వారిపై వ్రేలెత్తి చూపాలని హేతువు పలికారు. నాడు ఎంపీగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ అలుపెరగని కృషితో స్మార్ట్ సిటీ తీసుకురాకుంటే, 2014, 2020 రెండు పాలక వర్గాలు అభివృద్ధి చేశామనే ఆనవాళ్లు చెప్పుకోవడానికి మిగలక పోయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ రవీందర్ సింగ్ ను మేయర్ చేస్తే కోట్లాది రూపాయల గడించి తాను ధనవంతుడిగా మారాడు తప్ప రవీందర్ సింగ్ తో బిఆర్ఎస్ పార్టీకి జరిగిన లాభం శూన్యం అన్నారు. నాడు ఎంఐఎం పార్టీ సింగుకు మేయర్ అంశంలో మద్దతు ఇచ్చిన మాటను మరిచిపోవడం దారుణమన్నారు. భవిష్యత్తులో అవాస్తవాలతో కూడిన ఆరోపణలు ప్రచారం చేస్తే ఎంఐఎం నాయకులుగా తాము ఊరుకోబమని ఆధారాలతో జవాబిస్తామన్నారు.

---




## కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు

- స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

**న్యూఢిల్లీ,జూన్:** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్– ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళ్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

## ట్రంప్ ప్రకటనపై సానుకూలత




### - యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం

**టెహ్రాన్,జూన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు.'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది. అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరివరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించా యని చెబు తూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

## ఉత్తీర్ణత మెరుగు.. నైపుణ్యాల తరుగు

'విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతాంబీ పాత్రత్వాత్ ధనమాప్నోతి, ధనాత్ ధర్మం తతః సుఖం అంటే, విద్య వినయాన్ని ఇస్తుంది, వినయంతో వ్యక్తి పాత్రత (యోగ్యత) పొందుతాడు. పాత్రత వలన ధనం వస్తుందిబీ ధనంతో ధర్మం, ధర్మంతో చివరికి సుఖం లభిస్తుంది. ఇంతటి విశిష్టతను కలిగిన విద్య భగవంతుడు మనిషికి ప్రసాదించిన గొప్ప జ్ఞానసంపద. విద్య ఒక దేశ మానవ వనరుల నిర్మాణ సాధనం మాత్రమే కాదు, ఆ దేశ సంస్కృతి, సమాజ నిర్మాణం, ఆర్థిక అభివృద్ధికి ఆధారంగా నిలిచే మూలస్తంభం కూడా. విద్య విద్యార్థులను పట్టభద్రులుగా తయారుచేసే ప్రక్రియ మాత్రమే కాదు, శాస్త్ర జ్ఞానంతోపాటు విద్యార్థులను బాధ్యతగల పౌరులుగా, నైపుణ్యవంతులుగా తీర్చిదిద్ది పటిష్టమైన దేశనిర్మాణంలో కీలకపాత్రను పోషించే జ్ఞానభాండాగారం కూడా. విద్య పాఠ్యపుస్తకాల పఠనంతో ముగిసే అభ్యాసం మాత్రమే కాదు, ఆలోచనాశక్తిని వికసింపజేసి, జ్ఞానాన్ని ప్రసాదించి, సరైన జీవనమార్గాన్ని ఉపదేశించే గొప్ప మార్గదర్శి. భారతదేశానికి విద్యతో ఉన్న అనుబంధం చారిత్రికంగా, ఆధ్యాత్మికంగా, సామాజికంగా చాలా అపారమైనది. భారతీయ జ్ఞానసంపద ప్రాచీన కాలంలోనే ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే స్థాయిలో విస్తరించి ఉండేది. అనాదిగా భారతదేశం జ్ఞానభూమి, విద్యాక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచింది. 'సర్వేపి విద్యా సర్వత్ర గమ్యం' అనే తత్త్వంతో, విద్యను కేవలం ఉపాధి సాధనంగా కాక, జీవన మౌలికంగా భావించిన దేశం భారతదేశం. అయితే, కాలక్రమేణ పాలనా విధానాల మార్పులు, సామాజిక పరిణామాలు, ప్రపంచీకరణ వంటి ప్రభావాలతో భారతీయ విద్యా విధానం ఎన్నో రూపాంతరాలు చెందుతూ వస్తున్నది. భారతీయ విద్యా వ్యవస్థకు మూలం గురుకుల పద్ధతి. ఇందులో విద్యార్థి గురువుతో నివసిస్తూ విజ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం అనే మూడు మూలస్థంభాలపై విద్యను ఆచరణాత్మకంగా అభ్యసించేవాడు.



వేదాలు, ఉపనిషత్తులు, అర్థశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యశాస్త్రం వంటి శాస్త్రాలు బోధించబడేవి. విద్యార్థులు క్రమశిక్షణ, ధ్యానం, సేవ, సత్యం వంటి విలువలతో విద్యను సమగ్రంగా అభ్యసించేవారు. ఇస్లామీయ పాలనలో మదర్సాలు ప్రధాన విద్యా కేంద్రాలుగా మారాయి. వీటిలో అరబిక్, ఫార్సీ భాషలతోపాటు ఇస్లామీయ ధర్మశాస్త్రాలు బోధించబడేవి. సాధారణ ప్రజలు విద్యలో పాల్గొనే అవకాశం తగ్గింది. ఖగోళ శాస్త్రం, వైద్యం, సాహిత్యం, కళల అభివృద్ధి కొనసాగింది. 1835లో మకాలే ప్రవేశపెట్టిన విద్యా విధానం భారతీయ విద్యను ప్రగాఢంగా ప్రభావితంచేసింది. ఉద్యోగాలకే విద్యను లక్ష్యంగా చేస్తూ, పాఠశాలలు, కళాశాలల ద్వారా పరీక్షల ఆధారిత వ్యవస్థ రూపొందించబడినది. జ్ఞానాన్ని మార్కుల రూపంలో అంచనా వేసే ధోరణి మొదలైంది. భారతీయ భాషలు, సంప్రదాయ పాఠ్యాంశాలు మరుగున పడి, ఇంగ్లీష్ మాధ్యమం ప్రాధాన్యతను సంతరించుకున్నది. గురుకులాల స్థానాన్ని పాఠశాలలు, కళాశాలలు ఆక్రమించాయి.స్వాతంత్ర్యానంతరం విద్య అందరికీ సమానంగా అందించాలనే దృష్టితో జాతీయ విద్యా విధానాలు (ఎన్ఇపి) ప్రవేశపెట్టబడ్డాయి. ప్రాథమిక హక్కులపై దృష్టి, స్థానిక భాషల్లో బోధన, నైతిక విలువల ప్రాధాన్యం, సాంకేతిక వినియోగం, వెనకబడిన వర్గాల పిల్లలకు ప్రోత్సాహం వంటి అంశాలు ఇందులో ప్రతిఫలించాయి. నేటి విద్యా విధానం కాలంతోపాటు వేగంగా మార్పు చెందుతున్నా, ఆ మార్పు దిశలో ఎన్నో నిగూఢ లోపాలు కనబడుతున్నాయి. విద్యకు మూలమైన జ్ఞానం, నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసాలకు ప్రాధాన్యత తగ్గి, మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలకే ప్రాధాన్యత పెరుగుతున్నది. విద్యార్థికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 10 గంటల వరకూ కొనసాగే ఒకే ఒక్క దినచర్యగా విద్య మారడంతో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.